## కూలీల సంఖ్యను పెంచాలి

ధర్పల్లి, డిసెంబర్ 16 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులను ముమ్మరం చేసి, ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. అన్ని గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కూలీలు తమకు పనిచూపడం లేదని ఫిర్యాదు రావొద్దని పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

General Public/Banks/Financial Institutions, are hereby informed that my client **Sri. Ginkala Ramana Reddy S/o Ginkala Pulla Reddy,** Occ: Meson, R/o. H.No.8-176, Navipet (Vill & Mdl), Nizamabad ,Dist, has entered into an Agreement of Sale for purchase of below mentioned Schedule Property, from its lawful owner/s **Sri. Manchikatla Govardhan,** acquired through Regd. Gift (Settlement) Deed No.12874/2021, JSRO, Nizamabad, further my client paid advance/ Part payment towards sale consideration to his vendor/s, herein.

Further represented by My client that the Present Owner has lost link **Regd. Sale Deed No. 3726/1997,** accordingly lodged police complaint lodged police complaint at P.S, IV-Town, Nizamabad, on 16.09.2022, accordingly issued certificate on 02.11.2022, stating that the original link document/s stated above is not traced out.

Therefore, call upon general Public/Banks/ financial institutions in particulars are hereby having any objections or any charge or claim over the said property, they may approach with relevant evidence/documents to the undersigned within 7 days of this publication, failing which my client will proceed with sale transaction and conclude the same by paying total amount and get it registration in favour of my client. Further if any objections received / raised will not be entertained.

**::: SCHEDULE PROPERTY:::**

The Open Plot No.155, Ext: 200.00 Sq.yds, lies in Sy.No.95/U, as per GPLP No.3/90, situated at Mubaraknagar (Vill) Nizamabad (Mdl& Dist), Within Municipal limits of Nizamabad.

**As Bounded By : North :** Plot No.156, **South :** Plot No.154, **East :** 33'.0" wide Road, **West :** Plot No.162

**Sd/- E. JAYASIMHA,** Advocate,
Nizamabad, Cell No.9490242033,

# మెరుస్తున్న మోస్రా

- సుమారు రూ. 20 కోట్లతో అభివృద్ధి
- చురుకుగా కొనసాగుతున్న మండల కాంప్లెక్స్ భవన నిర్మాణం




గతంలో ఇరుకుగా ఉన్న మోస్రా ప్రధాన రోడ్డు, ప్రస్తుతం బీటీ రోడ్డు

మోస్రా (చందూర్), డిసెంబర్ 16 : మోస్రా మండల కేంద్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నది. మోస్రాలో గతంలో అరకొర వసతులతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోగా సుమారు ఐదేండ్ల క్రితం మండలంగా ఏర్పడిన అనంతరం మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి చొరవతో అభివృద్ధిలో దూసుకుపోతున్నది.

మండలంగా ఏర్పడిన అనంతరం పోచారం శ్రీనివాసరెడ్డి సుమారు రూ. 20 కోట్లు మంజూరు చేయించగా.. పలు అభివృద్ధి పనులు చేపట్టారు. మోస్రాలో రెవెన్యూ మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, మినీ స్టేడియం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ భవనం, పలు ఆలయాలను నిర్మించడంతోపాటు కుల సంఘాల నిర్మాణాలకు భారీగా నిధులు చేశారు. కొత్త నిర్మాణాలతో మోస్రా రూపురేఖలు మారి పట్టణాన్ని తలపిస్తున్నది. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల రూ. 7.20 కోట్లతో మండల కేంద్రంలో బీటీ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు.

మండలంలో ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ భవనాన్ని కోటి రూపాయలతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. నూతన మండలంగా ఏర్పడిన తక్కువ సమయంలో మోస్రా అభివృద్ధి చెందడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పోచారం చొరవ తోనే..



కొత్త మండలమైన మోస్రాకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించడంతో అభివృద్ధి చెందుతున్నది. ప్రస్తుతం వివిధ అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నూతన మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం, గ్రామస్తులకు తమ పనులు సులువుగా అవుతుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**- పిట్ల ఉమ, మోస్రా ఎంపీపీ**

### ఒకప్పుడు పల్లెటూరు లెక్క ఉంటుండె..



నాది మోస్రా గ్రామం. నాకు 60 ఏండ్లు దాటాయి. నా చిన్న నాటి నుంచి ఎన్నో ప్రభుత్వాల పాలన చూసిన. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మోస్రా అభివృద్ధి అయ్యింది. మోస్రా ఒకనాడు పల్లెటూరు లెక్క ఉంటుండె. ఇప్పుడు సిటీ లెక్క కొడుతున్నది. మండలం అయినంక మా పనులన్నీ ఇక్కడే అయితున్నాయ్.

**-పోతన్న, మోస్రా గ్రామస్తుడు**

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 16 : జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై చర్చి ఎదుట శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. జక్రాన్‌పల్లికి చెందిన సురేశ్ ఆర్మూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా.. అర్గుల్‌కు చెందిన పూజారి భూమన్న మోపెడ్ వాహనంపై తన కూతురు మనీషతో కలిసి జక్రాన్‌పల్లివైపు వస్తున్నాడు. జక్రాన్‌పల్లి హైవేపై చర్చి ఎదురుగా వీరి వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సురేశ్‌కు, భూమన్నకు స్వల్పగాయాలు కాగా.. మనీషకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని ఆర్మూర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 'బార్' కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల

నిజామాబాద్ లీగల్, డిసెంబర్ 16 : నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల శనివారం ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని మొదటి అంతస్తులో కార్యాలయం ఆధునీకరించి, బార్ ఆఫీస్ బేరర్లకు, కార్యవర్గసభ్యులకు అనుకూలంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఆశలత, సీనియర్ సివిల్ జడ్జిలు శ్రీకాంత్ బాబు, పద్మావతి, బార్ అధ్యక్షుడు చాంఢక్ దేవదాస్, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, ప్రధాన కార్యదర్శి భాగీచరణ్, సంయుక్త కార్యదర్శి సురేశ్, కోశాధికారి బిట్ల రవి, లైబ్రరీ కార్యదర్శి బాలరాజు నాయక్, ప్రభుత్వ న్యాయవాదులు శ్రీహరి ఆచార్య, యెండల ప్రదీప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజు, బంటు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగసంస్థ)
कम्मर्‌पल्లి శాఖ
నిజామాబాద్, తెలంగాణ-503308
టెలిఫోన్ నం. 08463272263

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
**{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **గతంలో ఆంధ్రా బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 05-10-2023 నాటికి **రూ. 26,83,923.35 (ఇరవై ఆరు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ వేముల స్వామి, ప్రాతినిథ్యం వహించు దాని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ వేముల స్వామిని** కోరుతూ **05-10-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **11 డిసెంబర్,2023న** లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 11-12-2023 నాటికి **రూ. 24,77,391.07/- (ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఏడువేల మూడు వందల తొంబై ఒక్క రూపాయల ఏడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండలం, కమ్మర్‌పల్లి గ్రామం వద్దగల రెసిడెన్షియల్ జోన్, 2వ బ్లాక్‌లో సర్వే నం. 597/P5లో ఖాళీ స్థలంపై గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి నెం. 1-29/7/1 కలిగిన నివాస భవనం యావత్తూ. ప్లాట్ మొత్తం సైట్ విస్తీర్ణం (54'-0''x 40'-0)= 2160-00 చ.అడుగులు లేదా 240-00 చ.గజాలు లేదా 200-67 చ.మీటర్లు. సరిహద్దులు: ఉత్తరం: వేముల చిన్న నర్సయ్య ఇల్లు, దక్షిణం: 30-0'' వెడల్పు G.P. రోడ్, పడమర: కొమ్ముల రాజా గంగారాం ఖాళీ స్థలం, తూర్పు: జడల రమేష్ ఇల్లు.

**తేది: 11-12-2023,**
**ప్రదేశం: కమ్మర్‌పల్లి**

**సం/-అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

## ప్రజల సమస్యలపై పోరాడుతా..



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కులాచారి దినేశ్

సిరికొండ, డిసెంబర్ 16 : ప్రజల సమస్యలపై కార్యకర్తలతో కలిసి పోరాడతానని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేశ్ అన్నారు. మండలకేంద్రంలో ముఖ్యకార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలతో మమేకమైన నాయకుడికి గెలుపోటములతో సంబంధం లేదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలలకోసారి సిరికొండకు వచ్చి ప్రజాసమస్యలపై పోరాడుతానని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి రామస్వామి, మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రంజిత్‌రెడ్డి, లింబాద్రి, శ్రీనివాస్, బాబూరావు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ విజేతలకు అభినందన

ఇందల్వాయి, డిసెంబర్ 16 : జిల్లాస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ 67వ బాలబాలికల నెట్‌బాల్ టోర్నీని ఈనెల 15వ తేదీన తాడ్‌బిలోలి జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో సుద్దులం జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానం, బాలురు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు గంగారాం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్, ఉపసర్పంచ్ రామారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ భూమేశ్వర్, వీడీసీ సభ్యులు మహిపాల్, సాయిప్రసాద్, సాయన్న, గంగారెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రదీప్, తిరుపతిరావు, సాయన్న, భారతి, శ్రీదేవి, పీఈటీ రమేశ్ పాల్గొన్నారు.

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.


దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **27 డిసెంబర్ 2023**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ A/c నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆర్మూర్ NIZA TG | కసిరెడ్డి స్రవంతి రెడ్డి | xxxxxxxxxxx1951 | 650205 | 10-అక్టోబర్-23 | 197.550 | 180.200 |
| 2 | ఆర్మూర్ NIZA TG | ఆలకుంట ఎల్లవ్వ | xxxxxxxxxxx2946 | 39644 | 20-నవంబర్-23 | 10.200 | 9.700 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**



అయ్యప్ప శోభాయాత్రకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## భక్తిశ్రద్ధలతో ఆరట్టు

సిరికొండ, డిసెంబర్ 16 : మండలంలోని పెద్దవాల్గోట్‌లో అయ్యప్ప స్వామి ఆరట్టును శనివారం మాలధారులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో మేళతాళాల మధ్య ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. అయ్యప్ప శరణుఘోషతో గ్రామం మార్మోగింది. అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలధారులు, భక్తులకు అన్నదానం నిర్వహించారు.